https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279



# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి :09 - సంచిక : 133- పేజీలు : 6 - వెల : రూ : 2 - శనివారం 20, జులై 2024


## ఏపీలో రాష్ట్రపతిపాలన పెట్టాలి - వైఎస్ జగన్..



అమరావతి – **అగ్రనేత** :వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. బుధవారం ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చారు. గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలతోపాటూ ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్యనాయకులతో కలిసి ధర్నా చేయనున్నట్లు తెలిపారు. వినుకొండలో దారుణ హత్యకు గురైన వైఎస్ఆర్సీపీ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్ పరామర్శించారు. రెండు రోజుల క్రితం హత్యకు గురైన రషీద్ పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బెంగళూరు పర్యటనలో ఉన్న వైఎస్ జగన్, విషయం తెలుసుకున్న తరువాత తాడేపల్లికి వచ్చారు. ఈరోజు మంగళగిరి నుంచి రోడ్డు మార్గం ద్వారా వినుకొండ చేరుకున్నారు. దారిపొడవునా వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, మాజీ మంత్రులు ఘన స్వాగతం పలికారు. అభిమానులకు కారులో నుంచి అభివాదం చేస్తూ పలకరించారు. వినుకొండ చేరుకున్న వెంటనే రహదారిపొడవునా కార్యకర్తలు వైఎస్ జగన్?ను చూసేందుకు ఉత్సాహం చూపించారు. ఆ తరువాత బాధితుని ఇంటికి చేరుకున్న జగన్ ముందుగా ప్రాణాలు కోల్పోయిన రషీద్ కు పుష్పాంజలి ఘటించారు.వైఎస్ జగన్ ను చూసిన వెంటనే రషీద్ కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. చెట్టంత కొడుకు ప్రాణాలు కోల్పోవడంతో కన్నీరుమున్నీరుగా విలిపించారు. హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జగన్ పరామర్శించేందుకు రావడంతో రషీద్ కుటుంబ సభ్యులకు ధైర్యం, అండ లభించిందని భావించారు. పోలీసుల తీరుతో పాటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై కూడా జగన్ కు వివరించారు. తన కొడుకును చంపిన వాళ్లను రోడ్డుపై ఉరితీయాలని డిమాండ్ చేశారు.

## మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన..

# త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ



హైదరాబాద్ – **అగ్రనేత** :తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అర్హత ఉండటంతో.. అవి లేకపోవడం వల్ల నిరుపేద కుటుంబాలకు పెద్ద ఆటంకంగా మారింది. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.. ఈ క్రమంలో తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని తెలిపారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. మంత్రివర్గంలో కొత్త రేషన్ కార్డు మార్గదర్శకాలపై చర్చిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎవరెవరికీ ఇవ్వాలన్నదానిపై చర్చించి.. మార్గదర్శకాలు ఖరారైన వెంటనే ప్రక్రియ ప్రారంభిస్తామని ఉత్తమ్ తెలిపారు. రేషన్ కార్డు వేరేగా.. ఆరోగ్యశ్రీ కార్డు వేరేగా ఇవ్వనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు రేషన్ కోసం.. ఆరోగ్యశ్రీ వైద్యం కోసం అని తెలిపారు.వాస్తవానికి చాలా కాలం నుంచి కొత్త రేషన్ కార్డులు అందించలేదు.. దీంతోపాటు కార్డుల్లో మార్పులు చేర్పులు ప్రక్రియ కూడా జరగలేదు.. దాదాపు ఏడెనిమిది సంవత్సరాల నుంచి జనం రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి హామీ ఇచ్చినప్పటికీ.. ఇంకా ప్రక్రియ మొదలు కాలేదు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.


## మున్సిపల్ కమిషనర్లతో

# మంత్రి నారాయణసమీక్ష




అమరావతి – **అగ్రనేత** : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వానికి ఏడాది రెండేళ్ల వరకు ఆర్థికంగా ఒడిదుడుకులు తప్పేలా లేవు. సంపద సృష్టి అన్నది ఓవర్ నైట్‌లో సాధ్యమయ్యే పని కాదు. వాటి ఫలితాలు రావడానికి వేచి చూడాల్సిన పరిస్థితి. దీంతో ఆర్థికంగా ముందుకెళ్లడం అంత ఈజీగా కనిపించడం లేదు. ఇప్పటికే ఆయా శాఖల్లో నిధుల కొరత వేధిస్తోంది. తాజాగా మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించిన పురపాలక శాఖ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ శాఖ ఖజానాను గత సర్కార్ పూర్తిగా ఖాళీ చేసిందని ఆరోపించారు మంత్రి నారాయణ. కనీసం వసతులు కల్పించేందుకు కూడా డబ్బులు లేవన్నారు. నిధులకోసం సీఎం చంద్రబాబును విజ్ఞప్తి చేశామని నారాయణ చెప్పారుమరోవైపు ఇటీవల ఢిల్లీ వెళ్లిన మంత్రి సత్యకుమార్%ొ% కేంద్రవైద్యఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా, పర్యావరణ, అటవీశాఖ మంత్రి భూపేందర్‌యాదవ్‌లను కలిసి రాష్ట్రానికి సాయం చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. నిధుల కొరతను ఢిల్లీ పెద్దలకు వివరించారు. అలాగే మానవ వనరులపై పెరిగిన వ్యయాన్ని భరించడానికి వీలుగా రూ. 1,000 కోట్లు అందించాలని కేంద్ర పెద్దలను కోరారు.ప్రస్తుతం ఉన్న ఆర్థిక వనరులతో రాష్ట్రాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకువెళ్లడం కత్తి మీద సాము. అయితే సీఎంగా సుధీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. తన ఎక్స్‌పీరియన్స్ ఉపయోగించి.. స్మూత్‌గా ముందుకు వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇటు సంక్షేమాన్ని.. అటు అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందించేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో ఫర్నిచర్ కొనుగోలును బ్యాన్ చేశారు. అధికారులు ఆర్భాటాలకు వెళ్లకుండా.. ఉన్నంతలో సర్దుకోవాలని సంకేతాలిచ్చారు. మొత్తంగా ఆర్థిక ఇబ్బందులను ఒక్కొక్కటి సెట్ చేసుకునే ముందుకు వెళ్తోంది ఏపీ ప్రభుత్వం.ఈ నేపథ్యంలోనే 2024 జూన్‌తో ముగుస్తున్న పౌర సౌకర్యాల ప్రాజెక్టు గడువును మరోసారి రెండేళ్లపాటు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు (ఏఐఐబీ)ని కోరినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రతి ఇంటికి 24 గంటలపాటు తాగునీరు అందించడానికి, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, మురికి నీటి కాలువలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే 2019 నుంచి 2024 మధ్య వదిలివేసిన పనులను పూర్తి చేయాల్సి ఉందన్నారు మంత్రి.

## కలకలం రేపుతున్న చాందిపుర వైరస్..



గుజరాత్ –**అగ్రనేత** :గుజరాత్‌లో చాందిపుర వైరస్ కలకలం రేపుతున్నది. ఆ వైరస్ బారినపడి ఇప్పటికే సబర్‌కాంతా జిల్లాలో ఒక చిన్నారి మరణించాడు. తాజాగా వడోదర జిల్లాలో మరో మరణం సంభవించింది. దాంతో వడోదర జిల్లాలో తొలి మరణం, గుజరాత్‌లో రెండో మరణంగా నమోదైంది. ఇటీవల అస్వస్థతకు గురైన ఆరేళ్ల బాలుడిని ఎస్ఎస్‌జీ ఆస్పత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించి కేవలం 10 గంటల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఆ తర్వాత ఆ బాలుడి టెస్ట్ రిపోర్టులో చాందిపుర వైరస్ సోకినట్లు తేలింది. గత కొన్ని రోజులుగా గుజరాత్‌లో చాందిపుర వైరస్ కేసులు నమోదవుతున్నాయి

## వాయుగుండంగా మారిన


# అల్పపీడనం..



హైదరాబాద్ – **అగ్రనేత** :ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయువ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. శనివారం తెల్లవారు జామున వాయువ్యదిశగా పయణించి.. పూరీ సమయంలో ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి 24గంటల్లో క్రమంగా బలహీనపడుతుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల రెండురోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శు

# గ్రూప్-2 అభ్యర్థుల పరీక్షవాయిదా..

హైదరాబాద్ – **అగ్రనేత** : తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.. ఆగస్టు 7, 8న జరగాల్సిన గ్రూప్-2 పరీక్షపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది.. గ్రూప్-2 పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేసింది.. డీఎస్సీ పరీక్షల కారణంగా వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేయడంతో గ్రూప్-2 ను తెలంగాణ ప్రభుత్వం వాయిదా వేసింది.తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.. ఆగస్టు 7, 8న జరగాల్సిన గ్రూప్-2 పరీక్షపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది.. గ్రూప్-2 పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేసింది.. డీఎస్సీ పరీక్షల కారణంగా వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేయడంతో గ్రూప్-2 ను తెలంగాణ ప్రభుత్వం వాయిదా వేసింది. డీఎస్సీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో గ్రూప్ 2 పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేసిన ప్రభుత్వం.. కొత్త తేదీలని త్వరలోనే ప్రకటించనుంది. గ్రూప్ %-% 2లో 783 పోస్టులు ఉండగా.. 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. డీఎస్సీ, గ్రూప్-2 వెంటవెంటనే ఉండటంతో వాయిదా వేయాలని అభ్యర్థులు గత కొంత కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు. దీంతో రేవంత్ సర్కార్ అభ్యర్థుల వినతులకు అనుగుణంగా డిసెంబర్




నెలకు వాయిదా వేయాలని నిర్ణయం తీసుకుంది.. వాస్తవానికి గత కొంతకాలం నుంచి డీఎస్సీ, గ్రూప్ 2 ఎగ్జామ్స్ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తుండగా.. ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయడానికి నిరాకరించింది.. ఈ క్రమంలో ప్రభుత్వం నిన్న అభ్యర్థులతో చర్చలు జరిపింది.. పోస్టులు పెంచి ఎగ్జామ్ వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేయడంతో సానుకూలంగా స్పందించింది.


## అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# పాతబస్తీ బోనాలకు

## ఈటల రాజేందర్ ను ఆహ్వానించిన నేతలు




ఉప్పల్, జూలై 19( **అగ్రనేత** ): హైదరాబాద్ పాత బస్తీ లో జరిగే మహాకాళి బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని శుక్రవారం బిజెపి నాయకులు ఉప్పోజి బలవంత చారి, దోరేటి ఆనంద్ గుప్తా, దేవర శ్రీనివాస్, సంతోష్ లు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని శామీర్ పేట్ లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

# ఉప్పల్ భగాయత్ లో అక్రమంగా నిర్మించిన షెడ్ కూల్చివేత






ఉప్పల్, జూలై 19 ( **అగ్రనేత** ): ఉప్పల్ బగాయతులో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్ ను ఉప్పల్ డిప్యూటీ ఆంజనేయులు ఆదేశాల మేరకు శుక్రవారం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. టౌన్ ప్లానింగ్ ఏసీపి వెంకటరమణ, టి పి ఎస్ సురేష్ ల నేతృత్వంలో ఉప్పల్ భగాయత్ లో అక్రమంగా నిర్మిస్తున్న షడ్ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణదారులు,ప్రజలు జిహెచ్ఎంసి నుండి అనుమతులు తీసుకొని ఇల్లు నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను నిర్దాక్షంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. ఉప్పల్ భగాయత్ లో అక్రమ నిర్మాణాలను గుర్తించామని వారికి నోటీసులు అందజేశామని తెలిపారు. ఇల్లు నిర్మాణం అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను నేరుగా కలవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# చింతల బాబురావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

- చింతల బాబురావు కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, మిత్రులు





హబ్సిగూడ, జూలై 16( **అగ్రనేత** ):హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల బాబు రావు జన్మదిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి. ధర్మేందర్ నాయక్(ధర్మా), ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్పార్టీ నాయకులు, ఎండీ .జావిద్, లక్ష్మీనారాయణ, ధర్మరాజ, శివ, క్రాంతి, సుమన్, కళ్యాణ్..యూవకులు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అప్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల బాబురావు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా తన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు పార్టీ నాయకులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## - విద్యుత్ శాఖ ఏఈ బి. కిరణ్ కుమార్ రెడ్డి



ఉప్పల్, జూలై 19 ( **అగ్రనేత** ): లెన్స్ షిఫ్టింగ్, రోడ్ వైన్డింగ్ పనులు, శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 20 వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భగాయత్ ఏ ఈ బి.కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి రామ్ రెడ్డి నగర్ ఉప్పల్ ఐ డి ఏ సబ్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ నగర్, కెసిఆర్ నగర్, సాయికృష్ణ నగర్, శ్రీ రామ కాలనీ, వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, సాబేరా కాలనీ, కురుమ నగర్, సత్యా నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, కేటీఆర్ నగర్, భరత్ నగర్ రోడ్ నెంబర్-10, శ్రీనగర్ కాలనీ, కామాక్షి పురం, వాసవి నగర్, రాంరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. అలాగే 11 కెవి లక్ష్మీనారాయణ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో టీవీ కాలనీ, గాంధీ నగర్, నేతాజీ నగర్, అరవింద్ నగర్, శ్రీ రమణపురం, చర్చి కాలనీ, శ్రీ రామ కాలనీ, కేటీఆర్ కాలనీ, జనప్రియ అపార్ట్మెంట్స్, జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ రామంతపూర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

# సీఎం రేవంత్ రెడ్డి: పరమేశ్వర్ రెడ్డి








కాప్రా ,జూలై 19 ( **అగ్రనేత** ):రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం సాధ్యమని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయడానికి హర్షిస్తూ పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈసిఐఎల్ చౌరస్తా లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున భాణసంచా పేల్చారు. 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి కూడా కేసీర్ రూ. 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని గుర్తు చేశారు.ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఆనాడు సోనియమ్మ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు.పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియా గాంధీ ఆనాడు సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆగస్టు లో రూ. 2లక్షల వరకు రైతుల రుణమాఫీ చేసి ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి ,సీతారాం రెడ్డి ,కృష్ణ రెడ్డి ,ఉమేష్ గౌడ్ ,పోచయ్య ,గడ్డం యాదగిరి , నాచారం ,హెచ్ బి కాలనీ ,మల్లాపూర్ ,కాప్రా చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాగశేషు ,పోలేపక అంజయ్య, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ , కప్పర సాయికిరణ్ గౌడ్ ,నాగిళ్ల బాల్ రెడ్డి ,ప్రభు ,నెమలి అనిల్ ,నూతలకంటి రాజు ,మహేష్ యాదవ్ ,కిషోర్ ఎన్ ఎస్ యు ఐ రాజేష్ ,అల్లూరియ్య ,పాకాల రాజు ,శ్రవణ్ గౌడ్ గుర్రాల సంతోష్ రెడ్డి ,విట్టల్ నాయక్ ,లింగం ,శ్రీకాంత్ రెడ్డి ,గోపాల్ యాదవ్ ,శివ భూపాల్ రెడ్డి ,రమాకాంత్ రెడ్డి ,ఉదయ్ ,సర్ఫరాజ్ ,బెల్లం శ్రీను ,సుదర్శన్ ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,పర్వతాలు సర్ఫరాజ్ ,అనిల్ గుప్తా ,అనిల్,భవాని ,ఉష ,ధనలక్ష్మి ,సునీత ,జెమినీ ,డివిజన్ అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్ సి సెల్ ,బి సెల్ నాయకులు పాల్గొన్నారు

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి కరపత్రం విడుదల

## - పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి – **అగ్రనేత** : వచ్చే నెల ఆగస్టు 5,6న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరిలోని కాలేజీలు హాస్టల్స్ విజిట్ చేసి అనంతరం ఉమెన్స్ కాలేజ్ వద్ద విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు %దీష% విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలిరావాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ ఏసీ టి బి సి బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బడ్జెట్లో బీసీలకు 5లక్షల కోట్లు కేటాయించాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి ఈ ప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు బీసీ బిల్లుకు మద్దతు తెలపకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు, చిన్నం సాగర్,పబ్బాల ఎలీషా, మనీషా రెడ్డి, శాలిని నాయక్, మాధురి, సంగీత, మౌనిక గౌడ్, వసుందరి,ప్రత్యూష,మానస, సునీత తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత




అనంతపురం జులై 19 **అగ్రనేత** : అనంతపురం పట్టణంలో వినాయక నగర్ చెందిన రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యం బాగా లేక మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కి తెలిసిన వెంటనే దాతల సహకారంతో 20 కేజీల బియ్యం ప్యాకెట్ తో పాటు ఒక నెల కి సరిపడే సరుకులు వాటి కుటుంబ సభ్యులకి మృతుడు వారి అమ్మకి శ్రీలత గారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రమేష్ గారి వారి తల్లి శ్రీలత గారికి కుటుంబ సభ్యుల తోడు ఎవరు లేరు ఇలా జరగడం చాలా బాధాకరం రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ద్వారా గతంలో 7000 రూపాయలు ఇవ్వడం జరిగింది ప్రస్తుతం ఒంటరి మహిళ కాబట్టి ఒక నెలకు సరిపడినంత సరుకులు ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహకారాలు అందిస్తామని ఈ యొక్క కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త సంబంధం ట్రైన్ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ సదానంద కుమార్ నజీర్ తదితరులు పాల్గొన్నారు

### జడ్.పి పరిషత్ ఉన్నత పాఠశాల కోటపల్లి (బాలురు)ను

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.



పీలేరు, **అగ్రనేత** ., జూలై 19:శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, జడ్.పి పరిషత్ ఉన్నత పాఠశాల కోటపల్లి (బాలురు) ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.హొఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి చెందిన రిజిస్టర్, పాఠశాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, పాఠ్యాంశాల ప్లాన్ రిజిస్టర్ తదితర రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్, షూస్, స్కూల్ బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, డిక్షనరీ, నోటు పుస్తకాలు, వంటివి వచ్చాయా లేదా అని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. స్టూడెంట్స్ కిట్ యూనిఫామ్ లను పరిశీలించారు. వీటన్నిటినీ పిల్లలకు త్వరగా అందజేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్ ఉపయోగించి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులను సరిగా నిర్వర్తించని ఎంఈఓ పద్మావతికి షోకాస్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.హొఅనంతరం పదవ తరగతిహొ పిల్లల తరగతి గదికి వెళ్లి అక్కడి పిల్లలను ఆర్థిక వ్యవస్థ పై పలు ప్రశ్నలను పిల్లలను అడిగారు. పిల్లల జవాబులతో జిల్లా కలెక్టర్ సంతృప్తి చెంది ఇంకా బాగా చదవాలని విశ్లేషణాత్మకంగా ప్రశ్నలు వేసుకొని చదివితే ఇంకా బాగా అర్థమవుతుందని పిల్లలకు సూచించారు. సామాన్యుడిలా నేల పైన కూర్చుని విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ శ్రీధర్ చామకూరిఅనంతరం పాఠశాల పిల్లలతో కలిసి ఒక సామాన్యమైన వ్యక్తిలా విద్యార్థులతో నేలపైన కూర్చొని మధ్యాహ్నం భోంచేసి మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించారు. భోజనం రోజు బాగుంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సొంత నిధుల నుంచి సైన్స్ ల్యాబ్ ను స్పాన్సర్ చేసిన జిల్లా కలెక్టర్.మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేసిన తర్వాత పాఠశాల పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో వసతులు అన్ని బాగున్నాయా లేదా, పాఠాలు బాగా చెబుతున్నారా లేదా, పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉన్నాయా, వంటి ప్రశ్నలను పిల్లల్ని అడగగా పదవ తరగతికి చెందిన యువతేజ మరియు గురు చరణ్ లు తమ పాఠశాలలో పాఠాలు బాగా చెబుతున్నారని, సైన్స్ ల్యాబ్ ఎక్విప్మెంట్ ని ఏర్పాటు చేస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ కు తెలపగా... కలెక్టర్ తన నిధుల నుంచి స్కూల్ కి సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని పిల్లలకు తెలపగా పిల్లలు మరియు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.హొచర్మవ్యాధులతో బాధపడుతున్న హాస్టల్ విద్యార్థులుహాస్టల్ విద్యార్థులకు చర్మవ్యాధులు ప్రబలుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా వెంటనే వైద్య శిబిరం నిర్వహించాలని తలపల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ని ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, ఏడి ప్రసాద్ బాబు, తహసిల్దార్ మహబూబ్ బాషా, పీలేరు మండల ఎంఈఓ లు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకరయ్య, బోధనా సిబ్బంది రామచంద్రయ్య, శేషాద్రి రెడ్డి, సురేంద్ర రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఖాదర్ భాష, సుదర్శన, స్వర్ణలత, జయ చంద్రారెడ్డి, వసంత కుమారి, అంజిరెడ్డి, నాగ సుబ్బయ్య, వెంకట్రమణారెడ్డి, నాగరాజ రెడ్డి, ద్వారకనాథ్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.హొ

# పాడి గేదెలు కోల్పోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి.

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్



భువనగిరి, **అగ్రనేత** : భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్ వెనుక భాగంలో గల మడికట్లలో ఈరోజు భువనగిరి పట్టణానికి చెందిన కట్ల శ్రీను తండ్రి లింగయ్యకు చెందిన మూడు పాడి గేదలు పొలం గట్లపై మేస్తుండగా కరెంటు వైర్లు తెగి పాడి గేదెలపై పడి కరెంటు షాక్ తో మూడు గేదెలు చనిపోయినవి కరెంటు అధికారుల నిర్లక్ష్యం కారణంగా పశువులకు మరియు రైతులకు చేతికి అందే విధంగా కరెంటు తీగలు సరి చేయకపోవడంతో లక్షల రూపాయల విలువైన మూడు పార్ట్ గేదలు కరెంట్ షాక్ తో మృతి చెందినవి గేదలు చనిపోయిన కట్ల శ్రీను కుటుంబాన్ని ప్రభుత్వము నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంట్ అధికారుల నిర్లక్ష్యంతో అనేక రోజులుగా కరెంటు వైర్లు మనుషులకు తాకే విధంగా ఉన్న పట్టించుకోకపోవడంతో ఈరోజు రైతు గేదెలు కరెంట్ షాక్ తో మరణించిన మని అధికారుల బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అని కరెంటు డిపార్ట్మెంట్ నుండి మరియు బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించి కట్ల శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### వ్యవసాయంలో పురుగుమందుల

# మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలి.

- ఫ్యాక్ట్ భారత ప్రభుత్వ రంగ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకర్...




కోదాడ – **అగ్రనేత** : వ్యవసాయంలో రైతులు రసాయనక ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలని భారత ప్రభుత్వ రంగ సంస్థ ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రవన్కోర్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకర్ తెలిపారు. గురువారం స్థానిక రేడియో గురువు 90.4 ఎఫ్ఎం రైతన్న కార్యక్రమం ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఆమోదం పొందిన పీఎం ప్రనామ్ పథకం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం ప్రనామ్ పథకం ద్వారా భూమాతను సొంత తల్లిలా చూసుకోవడం, భూమిని ఆరోగ్యంగా ఉంచడం, తద్వారా భూమాత యొక్క పోషణ, మెరుగుదల, పునరుద్ధరణ కోసం ఈ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలన్నారు. పంటలలో అనేక రసాయనాల వాడకం వల్ల మానవజాతి క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నాయని అన్నారు. నేల యొక్క పోషణ భద్రత కోసం భూసార ఆధారిత ఎరువులని వినియోగించాలని, సేంద్రియ ఎరువుల వినియోగం ఎంతో అవసరం అన్నారు. ఆర్గానిక్ కంపోస్ట్ వాడటం వలన నేలలో సేంద్రియ కార్బన్ ను పెంచుతుందని నేల గుల్లబారడానికి నెలలో సూక్ష్మజీవులని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. పీఎం ప్రనామ్ ప్రోగ్రాం ద్వారా భవిష్యత్ తరాలకు సుస్థిర వ్యవసాయం ఆరోగ్యవంతమైన నేలను అందించాలని ఈ కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రోత్సహిస్తుందన్నారు. సహజ వనరుల సంరక్షణలో భాగంగా మైక్రో ఇరిగేషన్, మల్చింగ్, జీరో టిలేజ్ ఫార్మింగ్, పంట మార్పిడి వంటి వ్యవసాయ పద్ధతుల్ని అనుసరించాలని రైతుల్ని కోరారు. దీనివల్ల భూసారం పెరుగుతుంది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది అన్నారు. ఆర్గానిక్ ఎరువును ఫెర్మెంటేషన్ పద్ధతి ద్వారా పోషకాల మోతాదు పెరుగుతుందనీ, మొక్కకు కావాల్సిన రూపంలో పోషకాలు అందుతాయని పంట పెరుగుదల, రక్షణ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని రైతులకు వివరించారు. రైతులు భూసార పరీక్షలు ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, పంట మార్పిడి పద్ధతి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఫ్యాక్ట్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా ఏటా పదివేలు పైగా రైతు పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి నేలలోని పోషకాలను రైతులకు తెలియజేస్తుందన్నారు. ముఖ్యమైన పోషకాలు అయిన నత్రజని, భాస్వరం, పొటాషియం ఆహార పంటలకు 4:2:1 నిష్పత్తిలో వాడమని సిఫార్సు చేస్తుండగా, రైతులు మాత్రం భాస్వరం పొటాష్ సిఫార్సు చేసిన దానికన్నా తక్కువగాను, నత్రజని పోషకాన్ని సిఫార్సు చేసిన దానికన్నా రెండు నుంచి రెండున్నర రేట్లు అధికంగా వాడుతున్నారని దీనివల్ల పోషకాల సమతుల్యత నెలలో దెబ్బతింటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్ట్ ఖమ్మం జిల్లా సీనియర్ ఆఫీసర్ శ్రావణ్, రేడియో గురు 90.4 ఎఫ్.ఎం ఫౌండర్ డైరెక్టర్ బాదే రాము పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- రుణమాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు
- ఇది సవర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు



నార్కట్ పల్లి – **అగ్రనేత** ఎన్నికలో ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటి సారిగా మహిళలకూ ఉచిత ప్రయాణం, రెండోదిగా ఉచిత కరెంటు బిల్లు గృహ జ్యోతి నేడు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణ మాఫీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో పాలాభిషేకం చేశారు. ముందు ముందు సామాన్య ప్రజల హామీలు కాంగ్రెస్ పార్టీ నెరవేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పేదోడి కి న్యాయం జరగాలంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారనే సాధ్యమన్నారు. తెలంగాణ మార్పు అంటే పేదోడి దగ్గరికి వచ్చిన ఫలితమే నేడు ఎంతో మంది రైతు కళ్ళల్లో ఆనందం వెలుగుతుందన్నారు.అదే విధంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగోటి శేఖర్, ముప్పిడి రవి, సింగం నర్సింహా, ముక్కముల నాగరాజు, రూపాని రాములు, నడిగోటి అంజయ్య, ఎల్లయ్య, మాధగోని శ్రీను, జక్కిలి గణేష్, శేఖర్, రఘు, నర్సింహా చారి, శివ, జలంధర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### రైతును రారాజు చేయడమే

# కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

నకిరేకల్ లో జోరు వర్షంలో అంబరాన్ని అంటిన రైతన్న సంబరాలు
సంబరాల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




నకిరేకల్, **అగ్రనేత** : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ నిధులు విడుదల సంధర్భంలో చేస్తున్న సంబరాల్లో భాగంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ నుండి మెయిన్ సెంటర్ వరకు రైతన్నలు నిర్వహించిన ర్యాలీలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు ఎండ్ల బండ్లు, ట్రాక్టర్ లు, డోల్లు, డీజె చప్పుడుల నడుమా జోరు వర్షంలో రైతులు, నృత్యాలు వేసుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం మెయిన్ సెంటర్ నందు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు, భారీ ఎత్తున హాజరుఅయ్యారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ :-ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికీ ధన్యవాదాలు తెలిపారు.మన నాయకుడు మన ముఖ్యమంత్రి రుణమాఫీ ఒకే సారి చేసి రైతులకు ఒడ్డున చేర్చటమే కాకుండా మాయ మాటలు చెప్పే ప్రతిపక్షాలను లేవలేకుండా చేశారని అన్నారు.వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నది కాంగ్రెస్ పార్టీ అనిఉచిత కరెంటు, రుణమాఫీ రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందాని గుర్తుచేశారు.దేశంలో ఏ ప్రభుత్వం చేయనిది నాడైనా నేడైనా మన ప్రభుత్వమే చేసిందని,ఈ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే ఓ మాజీమంత్రి రాజకీయల నుండి తప్పకుంటా అన్నారాని,మన ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల్లోగత ప్రభుత్వం చేసిన అప్పుల తాలూకు ఏడు వేలకోట్ల వడ్డీ కడుతున్నమని, ఈ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంతో పాటు ప్రజాస్వామ్య పాలన కూడా వచ్చిందని,ముఖ్యమంత్రి తో మాట్లాడి 10ఎకరాల్లో ఇంట్రిగెటెడ్ స్కూల్ నిర్మాణం చేసుకుందామని అన్నారు.దాంతో పాటుగా 100 పడకల ఆసుపత్రి,డ్రిగి కళాశాల ను తెచ్చుకుందామని అన్నారు,ఎన్నికల ముందు బిఆర్ఎస్ అయిటిపాముల లిఫ్ట్ కు కొబ్బరికాయలు కొట్టారు తప్ప ఏమి లేదు, దాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి చూపుతానని హామీ నీచ్చారు.బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు నీళ్లు., మీద చల్లుకొని ఊరేగింపు చేశాడు తప్ప అక్కడ పనులేమి జరగలేదని ఆరోపించారు.బ్యాంకు సమస్యలు ఏమ్కైనా ఉంటే నేను మాట్లాడుతా నా దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తానని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.భారీ ఎత్తున తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

### సీనియర్ విద్యార్థులు జూనియర్

# విద్యార్థులకు స్ఫూర్తిని అందించాలి.




## విద్యార్థులు స్నేహ భావం తో వుండి సహకారం అందించుకోవాలి.

కోదాడ – **అగ్రనేత** : జూనియర్ కాలేజీలలో కొత్త చేరే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం వహించి, వారితో స్నేహభావం తో మెలగాలని కోదాడ ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో గురువారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వెల్కమ్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా కాలేజీ లో చేరే విద్యార్థుల్లో కాలేజీ పట్ల వున్న భయాందోళన లు తొలగించేందుకు, వారు కాలేజీ వాతావరణానికి అలవాటు పడేందుకు వెల్కమ్ పార్టీలు ఉపయోగపడతాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు విద్యా స్ఫూర్తిని అందించాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్ల సలహాలు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకొని కాలేజ్ కు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం కాలేజ్ కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 26 జరిగే మహాసభలను జయప్రదం చేయండి




కూసుమంచి **అగ్రనేత** : ఈనెల 26న ఖమ్మం జిల్లా రూరల్ మండలం కాసిరాజుగూడెం గ్రామంలో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా ఏడవ మహాసభలను జయప్రదం చేయండి. పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరకాల లక్ష్మక్క వై జానకి. తల్లి గర్భంలోనే ఆడపిల్లలను పురిటిలోనే హత్యలు చేసిన క్రూర సమాజం మనది పితృ స్వామిక భావాలకు ఆవాసమైన దేశం మనది ఒక ప్రక్క కోట్లాదిమంది స్త్రీలు దరిద్రంతో అర్థాకలితో అనారోగ్యంతో రక్తహీనత వివక్షతతో ఇంట బయట హింసతో తీవ్రమైన మానసిక ఒత్తిడితో వరకట్న హత్యలతో నిత్యం స్త్రీలు వేలాదిమంది బలి అవుతున్నారు పొట్ట గడవక కన్న బిడ్డలను అమ్ముకునే పరిస్థితి నేడు దేశంలో ఉంది సమానత్వం స్త్రీ విముక్తి కోరుకునే ఏ ఒక్కరు ఇలాంటి పరిస్థితిని సహించరు వ్యతిరేకించకుండా ఉండలేరు అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం హిందుత్వ సామ్రాజ్యవాదం జడలు ఒప్పుకొని వికటాసం చేస్తుంది గొంతెత్తిన వారిపై అన్ని రకాల హస్తిత్వాలపై దాడికి తెగబడుతుంది ప్రశ్నించిన వారిని గొంతులు నలిపివేస్తుంది అమాయక ఆదివాస గిరిజన మహిళలను సభ్యసమాజం తలవంచుకునే విధంగా మణిపూర్ లో మహిళలపై మానభంగాలు హత్యలు గ్రామాలపై పడి దాడులు లూటీలు చేసి ఆదివాసి మహిళలను ఊరేగించిన ఘనత మోడీ ప్రభుత్వానిది హిందూ మతోన్మాదం సామ్రాజ్యవాదులకు దేశాన్ని తాకట్టు పెట్టింది సామ్రాజ్యవాదం దోపిడిని తీవ్రతరం చేసింది ఇలాంటి తరుణంలో ఈనెల 26 తేదీన ఖమ్మం జిల్లా రూరల్ మండలం కాసిరాజుగూడెంలో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఏడవ జిల్లా మహాసభలను జరుపుకుంటుందని ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గాదె ఝాన్సీ అందే మంగ టీపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి మణి పాల్గొని ప్రసంగిస్తారని కావున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు..

# ఉద్యమ ఉద్యమాల సూర్యుడు రాయల సుభాష్ చంద్రబోస్



కూసుమంచి **అగ్రనేత** : విప్లవ ఉద్యమాల సూర్యుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్. మాస్ లైన్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు రేపాకుల శివలింగం. భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ ప్రజల విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ రాయల వెంకటనారాయణ. గోపాలకృష్ణయ్యల స్ఫూర్తితో ఉద్యమ బాట పట్టిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ రైలు ప్రమాదంలో మరణించడం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరని లోటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు రేపాకుల శివలింగం అన్నారు. పిండిప్రోలు గ్రామంలో రాయల వెంకట్ నారాయణ భవన్ లో జరిగిన సంతాప కార్యక్రమంలో శివలింగం మాట్లాడుతూ నిత్యం రైతులు ప్రజా పోరాటాల వైపు ప్రయాణించాలని పోరాటాలే జీవిత లక్ష్యంగా పెట్టుకొని రైతు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకుంటే దేశవ్యాప్తంగా తిరిగి మనోధైర్యం కల్పించి వారికి అండగా నిలిచిన రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి నష్టదాయకమని అన్నారు. మార్కెట్లో దోపిడీకి వ్యతిరేకంగా. సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఎన్నో రైతాంగ పోరాటాలను విజయవంతంగా నిర్వహించిన విప్లవాల ఉద్యమాల సూర్యుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అని శివలింగం అన్నారు. జులై 19 నుండి జులై 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన సంతాప సభలు జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు అమలు చేయాలని . జులై 28న ఖమ్మంలో జరుగు రాష్ట్ర సంతాప సభ ను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు, రాయల రవికుమార్, తిమ్మిడి హనుమంతరావు, మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, పాలేరు డివిజన్ నాయకులు పులి గుజ్జ వెంకటస్వామి. బానోతు శంకర్. ఆరెంపల వెంకన్న. గొడుగు విజయ్. రాయిండ్ల చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు.

# కూనూరు సాయి కుమార్ గౌడ్ అధ్వర్యంలో ఎస్కే.మోహిన్ కి మొహరం కానుక

## - రూ.10000/- అందజేసిన పారిశ్రామిక వేత్త మిర్యాల శేషయ్య



రామన్నపేట, జూలై 19 : మొహరం పండుగ సందర్భంగా మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ఎస్కే.మోహిన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ అధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మిర్యాల శేషయ్య పండుగ కానుకగా రూ.10000/- నగదు ను శుక్రవారం నాడు భోగారం గ్రామానికి వచ్చి అందజేశారు. అనంతరం శేషయ్య మాట్లాడుతూ కులం, మతం విభేదాలు లేకుండా పండుగ నిర్వహించే కార్యక్రమానికి అండగా ఉంటామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, గోగు సతీష్, జెల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుడి దృష్టి మళ్లించి ఏటీఎం కార్డు తస్కరించి డబ్బులు డ్రా చేసినా ఇద్దరి నిందితుల అరెస్ట్ -పదివేల రూపాయలు స్వాధీనం. కేసు నమోదు




ఉప్పల్, జూలై (19 **అగ్రనేత** ): ఓ వృద్ధుడి దృష్టి మళ్లించి ఏటీఎం కార్డు తస్కరించి డబ్బులు డ్రా చేసినా ఇద్దరు నిందితులను ఉప్పల్ పోలీస్ అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం..ఉప్పల్ కళ్యాణ్ పురి నివసించే ధరావత్ రామకోటి (58)ప్రభుత్వ ఉద్యోగి,ఉదయం ఇంటి నుండి బయలుదేరినప్పుడు ముగ్గురు వ్యక్తులుదృష్టి మళ్లించి మాయమాటలు చెప్పి అతని వద్ద ఏటీఎం కార్డు సత్కరించారు. ప్రశాంత్ నగర్ ఎస్.బి.. ఐ ఏటీఎం లో 80000 రూపాయలు డ్రా చేశారు. అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ రఘు రాముడు అనుమానాస్పదంగా ఉన్న ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే రామకోటి ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. అదుపులోకి మల్కాజిగిరి చెందిన ప్రైవేటు ఉద్యోగి కుదుముల సాయి కిరణ్ అలియాస్ బుల్లెట్ సాయి(26),బోడుప్పల్ బాలాజీ హిల్స్ చెందిన జల్లాపూర్ సాయికిరణ్ (23) విచారించగా నేరం అంగీకరించారు.వారి వద్ద నుంచి పదివేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు. మరో వ్యక్తి ఫరర్ లో ఉండగా బిఎస్ఎన్ కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నాను.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



రామన్నపేట - **అగ్రనేత** : మండల పరిధిలోని మునిపంపుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రైతు ఋణ మాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామ ల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం గార్ల చిత్ర పటలకు పాలాభిషేకం బొడ్రాయి సెంటర్ వద్ద నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఉయ్యాల నర్సింహ,ఉయ్యాల లక్మి నర్సు,రచ్చ రమేష్, జమల్ ద్దీన్,యాదాసు యాదయ్య, కునూరు రవి కుమార్,అశోక్ రెడ్డి, బాదే భిక్షం,అరుణ్, భాస్కర్,శేషాద్రి,తొల్పునూరి మల్లేశం భాషపాక యాదయ్య, గాదె వెంకటేశం, బూడిద ముత్యాలు,యూత్ అధ్యక్షుడు సతీష్, లక్ష్మణ్,నవీన్, కిరణ్,ఉపేందర్ మరియు పార్టీలకు అతీతంగా రైతులు పాల్గొన్నారు

# నాగారం ప్రజలకు మునిసిపల్ ఛైర్మన్ చంద్రా రెడ్డి విజ్ఞప్తి



కీసర. **అగ్రనేత** జులై 19: వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ వారానికి ఒక రోజు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న మురుగు నీటిని శుభ్రం చేసుకువాలని నాగారం మునిసిపల్ ఛైర్మన్ చంద్రా రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. డెంగ్యూ, మలేరియా రోగాల పడకుండా ప్రజలు జాగ్రత్త పడాలని, డెంగ్యూ నివారనే ఉత్తమ రక్షణగా ఫ్రైడే డ్రై డే పై ప్రజలకు అవగాహన పరిచారు.



# ఘన సన్మానం

చౌటుప్పల్, సూర్య ప్రభంజనం : పట్టణ కేంద్రంలోని బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ ఎన్నికైన సందర్భంగా మెడిటేషన్ నిర్వాహకులు స్వర్ణలత దేవుని చిత్రపటం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి వివరించి మీకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర్యూనారయ. సత్యనారయణ , ముత్యాలు , లక్ష్మి శాంతి , తదితరులు పాల్గొన్నారు.

# కూనూరు సాయి కుమార్ గౌడ్ అధ్వర్యంలో ఎస్కే.మోహిన్ కి మొహరం కానుక



**అగ్రనేత** ప్రతినిధి రామన్నపేట: మొహరం పండుగ సందర్భంగా మండలంలోని భోగారం గ్రామానికి చెందిన ఎస్కే.మోహిన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ అధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మిర్యాల శేషయ్య పండుగ కానుకగా రూ.10000/- నగదు ను శుక్రవారం భోగారం గ్రామానికి వచ్చి అందజేశారు. అనంతరం శేషయ్య మాట్లాడుతూ కులం, మతం విభేదాలు లేకుండా పండుగ నిర్వహించే కార్యక్రమానికి అండగా ఉంటామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, గోగు సతీష్, జెల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల 50 వెయ్యిల ఎల్ఓసి చెక్కును అందజేసిన సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్/ సంగరెడ్డి జిల్లా - **అగ్రనేత** : శాసనసభ పరిది పట్టణంలోని తన అతిధి గృహం వద్ద శుక్రవారం పట్టణంలోని 16 వ వార్డుకి చెందిన రవికుమార్ కు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొగి మల్లికార్జున్ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ డేవోలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి 2 లక్షల 50 వెయ్యిల రూపాయల ఎల్ఓసి ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తిసుకుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి వైద్య నిమిత్తం ఎల్ఓసి లు ఇచ్చి ఆపన్న హస్తాన్ని అందిస్తుందని అన్నారు. 2.50 లక్షల ఎల్ఓసిని అందుకున్న లబ్దిదారుడు మాట్లాడుతూ నిరుపేదలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ సురేష్ షెట్కార్, ఛైర్మన్ గిరిదర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి నర్సింహారెడ్డి, మొగుడం పల్లి మండల మాజీ ఎంపిపి గుండారెడ్డి, సీనియర్ నాయకులు బొగి మల్లికార్జున్, ధనసిరి మల్లికార్జున్ రెడ్డి, మల్లిఖార్జున్ పాటిల్ పోట్ పల్లి, ప్రమోద్ కుమార్ సంద్ర, సతీష్ కుమార్ మన్నపూర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వమని నిరూపించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి



ఆర్మూర్ జులై 19 **అగ్రనేత** ప్రతినిధి లిక్కీ శ్రావణ్ : పదేళ్ళు రుణమాఫీ చేయకుండా కేసీఆర్ మాటలతో బురిడికొట్టించారని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వమని నిరూపించారని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్మూర్ లో జరిగిన రైతు సంబురాల్లో అంబేద్కర్ చౌరస్తా నుండి మున్సిపల్ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీకి ఆయన హాజరై మాట్లాడారు. మాట తప్పని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ,ఎంపిటిసి లను, జడ్పిటిసి లను కౌన్సిలర్ లని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి, ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్ బిన్ హందానన్, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్దేవి లావణ్య, అయ్యప్ప శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ షేక్ మున్ను, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిబాబాగౌడ్, నాయకులు గోర్త రాజేందర్, మార చంద్రమోహన్, మోత్కూరి లింగాగౌడ్, యాల్ల సాయిరెడ్డి, మారుతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్గుల్ రాజారాంకు నివాళులు అర్పించిన నేతలు

ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ మినరల్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్, తెలంగాణ సొసైటీ యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డిలకు శుక్రవారం ఆర్మూర్ లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం చౌరస్తా వద్ద అంబేద్కర్, మాజీ మంత్రి అర్గుల్ రాజారాం విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# కక్కిరేణి గ్రామ సమస్యలు పరిష్కరించాలి



## సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**అగ్రనేత** ప్రతినిధి - రామన్నపేట : కక్కిరేణి గ్రామంలో అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై నిర్వహించిన సిపియం పోరుయాత్ర సందర్భంగా గ్రామ శాఖ నాయకులతో కలసి గ్రామంలో పలు వీదులు పరిశీలన చేసి సర్వే నిర్వహచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కక్కిరేణి నుండి రామన్నపేట,మాండ్ర, పిల్లిగూడెం మరియు అక్కేనపల్లి,ఎన్నారం వెళ్ళే రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. కక్కిరేణి నుండి రామన్నపేట వరకు బిటి రోడ్డు ద్వంసమయి ఆర్.టి.సి బస్సు సర్వీసు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు.నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో,నాసిరకం పనులతో మెట్లు,రీలింగ్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నీటి ట్యాంకు శుద్ది చేయాలన్నా చేయలేని పరిస్థితి అదేవిదంగా 8వ వార్డులో రెండో సారి సిసి వేసిన మళ్ళీ రోడ్డుపై మురుగు నీరు నిలిచి దోమల విహారంతో పరిసర గృహాల వారు రోగాల భారిన పడాల్సిన దుస్థితి ఏర్పడింది.2017 సం,, కోటి తొంబై లక్షలతో నిర్మించిన అసీఫ్ నహర్ కాల్వపై వంతెన 7 సం.పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. అంగన్ వాడీలకు సొంత భవనాలు లేక ఇతర భవనాల్లో కాలమెల్లదీస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్యం లోపించి పరిపాలన పడకేసిందని వెంటనే అధికారులు గ్రామంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు వేముల సైదులు,శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య,నాయకులు శివ కుమార్,సురేష్,పూలమ్మ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సురేష్ షెట్కార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు సాయిలు బృందం



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ **అగ్రనేత** ప్రతినిధి: జహీరాబాద్. సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది కోహిర్ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి సాయిలు బృందం శుక్రవారం నాడు మధ్యాహ్నం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ తో కలిసి శాలువకప్పి బొకేతో సన్మానించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా విజయం సాధించిన సందర్భంగా నాయకులు దాసరి సాయిలు సన్మానించి శుభాకాంక్షలు తెలపగ, ఎంపీ సురేష్ షెట్కార్ వారి యోగ క్షేమలను అడిగి తెలుసుకున్నారు. నాగిరెడ్డి పల్లి గ్రామ అభివృద్ధి కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఎంపితో సాయిలు కోరగా ఎంపీ సురేష్ షెట్కార్ సానుకూలంగా స్పందించి తప్పకుండా సహకరించి అభివృద్ధి చేద్దామని అన్నారు.

# ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి శ్రీకారం



**అగ్రనేత** ఖమ్మం:ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం
- మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి
- కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు
- త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు

ఖమ్మం రూరల్ : మంత్రి పొంగులేటి చొరవతో పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ పరిధిలో కళాశాలకు కేటాయించిన ముప్పై ఎకరాల్లో శాశ్వత భవనం నిర్మాణం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎన్నికల స్టంట్ లో భాగంగా జెఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికీ దాని నిర్మాణంపై శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కళాశాలను అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలకు శాశ్వత భవనం ఉండేలా కృషి చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం జెఎన్టీయూ అధికారులు కాంటూర్ సర్వేను పూర్తి చేశారు. భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ప్రణాళికలను రూపొందించారు. జెఎన్టీయూహెచ్ డైరెక్టర్లు, ప్రొఫెసర్లు డాక్టర్ వి.వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి, డాక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సర్వేయర్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించారు. త్వరలోనే శంకుస్థాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జెఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు తెలిపారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**అగ్రనేత** రిపోర్టర్ మల్కాజిగిరి :మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి. పేద ప్రజలను గుర్తించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాషా నగేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా నారాయణపేట నియోజకవర్గం పరిధిలోని ఏక్లాస్ పురం లో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి నగేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చి పేద ప్రజలను గుర్తించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్. మన ఐదు వేళ్లు నోటిలోకి వెళ్తున్నాయంటే దానికి కారణం రైతు. రైతు పండిస్తున్న పంటని గిట్టుబాటు ధర అందిస్తూ, రైతు రుణమాఫీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాషా తారక్, కాషా తాయప్ప, డబ్బా ఊషప్ప, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి



కూసుమంచి **అగ్రనేత** : విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి కూసుమంచి ఎంఈవో బీవీ రామాచారి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని కూసుమంచి ఎంఈవో బీవీ రామాచారి అన్నారు. శుక్రవారం కూసుమంచి ఎస్సీ కాలనీ నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని.. ఎక్కడ పనిచేసిన అంకితభావంతో పని చేయాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేపట్టి విద్యార్థులను ఉన్నతులుగా తీ ర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన కోటేశ్వరరావు, బదిలీపై వెళ్లిన శ్రీనివాసా చారి, విజయలక్ష్మిని సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విద్యార్థులు పరీక్ష ప్యాడ్లు, తదితర సామగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భాస్కర్, కూసుమంచి ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, విజయకుమారి, స్వరూప, సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, జాఫర్ పాల్గొన్నారు.

# గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావుకు అపూర్వ స్వాగతం




ఖమ్మం **అగ్రనేత** : రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారికి అపూర్వ స్వాగతం. అభిమానులు,కాంగ్రెస్ కార్యకర్తలు నడుమ ఘన సన్మానం.బాణాపురం లో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు.రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారికి ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బాణాపురం వచ్చిన ఆయనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగత ర్యాలీ నిర్వహించారు..మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాణాపురం గ్రామ రైతు వేదిక నందు రైతు రుణమాఫీ సంబరాల్లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేంద్రం, మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రరెడ్డి బాణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్ ను సన్మానించిన ఎస్సీ ఎస్టీ మెంబర్స్




కుషాయిగూడ డిపో ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్ డిపోకు నూతనంగా వచ్చిన డిపో మేనేజర్ మహేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి సంఘం తరఫున ఒక ఇండోర్ ప్లాంట్ ని బహుమతిగా ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో కుషాయిగూడ బస్సు డిపో ఎస్సీ ఎస్టీ కార్మిక సోదర సోదరీమణులు హాజరై విజయవంతం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ సంజీవరావు , ఆర్ ఉదయ్ కుమార్ ఏ డి సి, రీజినల్ సెక్రటరీ శ్రీ గౌడ రవి కిరణ్ ,డిపో సెక్రటరీ ఆట పండరి మరియు ప్రెసిడెంట్ చక్రమోహన్ ,ట్రెజరర్ ఏ రామకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ ప్రభాకర్ ,గ్యారేజ్ సెక్రటరీ రవీందర్, వైస్ ప్రెసిడెంట్ . రావు, సాయి మహిళా కార్మిక సోదరీమణులు స్వరూప విజయ పోచమ్మ విజయలక్ష్మి డిపో కార్మికులు బి వెంకటేశం, సిహెచ్ నర్సింగరావు, బి నర్సింగ్ రావు, యాదగిరి, సురేష్ బాబు వారు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

# మహిళలకు ఇంచ్చినా ప్రతీ హామి అమలు చేస్తాం



ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్‌బి
సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జూలై 19 **అగ్రనేత** న్యూస్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో జహీరాబాద్ పట్టణలో ఏర్పాటు చేసిన సుమారు 700 లకు పైగా కల్యాణ లక్ష్మి చెక్కులు ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ చేతుల మీదుగా పంపిణి చేయడం జరిగింది ఈ సందర్బంగా సురేష్ కుమార్ షేట్కార్ గారు మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది అన్ని ఇచ్చిన మాటలు 100శాతం అమలు చేసి చూపిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ తమతో సహకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.పేదింటి ఆడబిడ్డల కోసం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరైన నగదును ఆయా కుటుంబాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కోరారు. ఈ కార్యక్రమం లో స్వీటీవీన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిదర్ రెడ్డి, హన్మంత్ రావు పటేల్, అశోక్ మాజీ ఎంపీటీసీ, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామకరణం మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 19 **అగ్రనేత** న్యూస్ రిపోర్టర్సం :గారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో న్యాల్ కాల్ మండలం పరిధిలో చిక్కుర్తి గ్రామానికి చెందిన అనిల్ రెడ్డి మానవరాలి నామకరణం మహోత్సవం కార్యక్రమాలు జహీరాబాద్ పట్టణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరోత్తమ్ గారు, జహీరాబాద్ నియోజికవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల క్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం



**రైతులకు అండగా నిలిచిన రుణమాఫీ**
**ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 19 **అగ్రనేత** న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండలంలోని కంగ్టి గ్రామ రైతు వేదిక లో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని గ్రామ రైతులతో కలిసి పులమొక్క ని ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా నాటారు. అనంతరం గ్రామ రైతులు మరియు నాయకులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం లో అన్నదాత కి మంజి రోజులు వచ్చాయని అన్నారు... వరంగల్ సభలో లోకసభ పక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు 6 గ్యారంటీల్లో ఒక్కటైన రుణమాఫీ ని లక్ష రూపాయల మాఫీతో మొదలు పెట్టారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ ని చేసి రైతుల భారాన్ని తగ్గిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో షాదుల్ , %ూణ% అగ్రికల్చర్,%ూ. శీ%, ఎంపీడీఓ, మాజీ జడ్పీటీసీ సర్దార్, మాజీ ఎంపీపీ దానం నాగన్న , మాజీ మండల అధ్యక్షులు బాసి రెడ్డి గారు, మాజీ బొర్గి సర్పంచ్ బాబు పటేల్ , ప్రకాష్ రాథోడ్ , మాజీ సర్పంచ్ తుర్కవడగమ మరియమ్మ , సర్పంచ్ లక్ష్మి , నాయకులు పరుశురాం , మాజీ ఎంపీటీసీ లు మనోహర్ పాటిల్ , చంద్రశేఖర్ మండల మరియు గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పి హెచ్ సి సెంటర్ ని ఆకస్మిక తనిఖీలు చేసిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూలై 19 **అగ్రనేత** న్యూస్ రిపోర్టర్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి పట్టణంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్ ని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.రైతు రుణమాఫీ సంబరాల్లో భాగంగా కంగ్టి పట్టణం లో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసే సందర్భంలో శాసన సభ్యులు ఆకస్మికంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ ని తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ని మరియు మందుల రిజిస్టర్ ని చూసారు. సిబ్బంది సమయపాలన చేయాలని తుచతప్పకుండా విధులకు హాజరు కావాలని ఆదేశించారు , ప్రజలకు ఇబ్బంది కలిగే విదంగా ఏ పని చేయకూడదని రోగులను జాగ్రత్త గా చూసుకోవాలని అన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే సహించనని కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పరుశురాం మాజీ జడ్పీటీసీ సర్దార్ నాయక్ , మాజీ ఎంపీపీ నాగన్న,కాలే రాజు ,శ్రీనివాస్ రెడ్డి ,భూంరెడ్డి గార్లు మరియు మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు



కూసుమంచి **అగ్రనేత** : రైతు రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, టి పి సి సి కార్యదర్శి రాం రెడ్డిగోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ, ఊరేగింపు సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక లాంటివాడని, రైతు పంట పండించకపోతే ఎంత ఆస్తి ఉన్నా లాభం లేదని, మనందరకు అన్నం పెట్టే రైతు కష్టాలలో ఉండకూడదని, రైతు కన్నీరు పెట్టకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని, అదేవిధంగా భవిష్యత్తులో కౌలు రైతులకు, రైతు కూలీలకు సాయం చేయబోతుందని, వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్లు రూపాయలు అప్పుతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోయినప్పటికీ, సొంతంగా నిధులు సమకూర్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కేవలం లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటించినప్పటికీ, నెరవేర్చలేకపోయిందని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం ఎనిమిది నెలలు అయినప్పటికీ ఇచ్చిన మాటకు 2 లక్షల రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని, తెలిపారు. ఇలాంటి ప్రభుత్వమే రైతుకు కావాలని, పాల్గొన్న రైతులంతా సంబరాలతో ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీటీసీలు నల్ల మోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, సునీత,ఎమ్మార్వో సుధాకర్, ఏవో తారాదేవి, ఏఈఓ మున్ని, సీఈవో ముత్తయ్య,నాగయ్య, షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, చల్ల మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ, ఇమ్మడి రామనాథం, కొమ్మినేని శ్రీను విట్ట శ్రీను, మాలోత్ బావ్ సింగ్, గుగులోతు చింటూ, అజ్మీర రాందాస్, కోలా వెంకటేశ్వర్లు బండి లక్ష్మీ నర్సు, దేరంగుల తిరపయ్య, బద్దల శేఖర్, దుద్దుకూరి నాగేశ్వరరావు జలగం శ్రీను దొడ్డ వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, రబ్బానీ పాషా, ధరావతులాలు, శీలం పుల్లయ్య బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

క్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్%ొ% ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# మండల ఎరువుల డీలర్ల కమిటీ ఎన్నిక



కూసుమంచి, **అగ్రనేత** :కూసుమంచి మండలం ఎరువులు విత్తనాలు పురుగుమందుల డీలర్ కమిటీ సమావేశం శుక్రవారం కూసుమంచి మండలంలోని పాలేరు లో జరిగింది ఈ కమిటీ సమావేశం మండలంలోని సుమారు 50 మంది ఫెర్టిలైజర్స్ డీలర్లు పాల్గొని నూతన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులను మరియు జిల్లా కమిటీ ఈసీ మెంబర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఇంటూరి నారాయణ కార్యదర్శిగా శ్యామ్ సుందర్ రెడ్డి జిల్లా ఈసీ కమిటీ సభ్యులుగా మహమ్మద్ రంజాన్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశంలో డీలర్లు తిరుపతిరావు ఇందుర్తి వెంకటరెడ్డి బండ్ల సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హరీష్ రావు కన్నయ్య తాలూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఆధార్ కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంచాలి

**సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య**




**అగ్రనేత** ప్రతినిధి రామన్నపేట మండల కేంద్రంలో ఆదార్ కేంద్రం ప్రజలకు సక్రమంగా అందుబాటులో ఉండక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపియం పోరుబాటలో భాగంగా తాళం వేసి ఉన్న ఆధార్ కేంద్రం వద్ద మండల కమిటి ఆద్వర్యంలో దర్నా నిర్వహించి అనంతరం తహసిల్థార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఉండబడిన ఏకైక ఆధార్ కేంద్రం నిత్యం తెరవకపోవడంతో 30 రోజుల వరకు ఆధార్ కేంద్రం మూసివేయబడుతుందని బోర్డు పెట్టడంతో ప్రజలు వెనుదిరిగి వెళ్ళి వేరే మండలాల్లో చేయించుకుంటున్నారన్నారు. నిర్వాహకులను ప్రశ్నించగా సర్వర్ రావటం లేదు అందుకే ముసి ఉంటుందని నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఉన్న ఒక్క ఆధార్ కేంద్రం పనిచేయకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని ఆధార్ కేంద్రం ప్రతి రోజు సక్రమంగా నడిచేలా చర్య తీసుకోవాలని సమగ్ర దర్యాప్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,గాదె నరేందర్,మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు,కల్లూరి నగేష్,బావండ్లపల్లి బాలరాజు,వేముల సైదులు,గొరిగె సోములు,ఎర్ర రవిందర్,కట్ట అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**రుణమాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు**

**అగ్రనేత** ప్రతినిధి రామన్నపేటలిఎన్నికలో ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటి సారిగా మహిళలకూ ఉచిత ప్రయాణం, రెండోదిగా ఉచిత కరెంటు బిల్లు గృహ జ్యోతి నేడు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణ మాఫీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో పాలాభిషేకం చేశారు. ముందు ముందు సామాన్య ప్రజల హామీలు కాంగ్రెస్ పార్టీ నెరవేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పేదోడి కి న్యాయం జరగాలంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారనే సాధ్యమన్నారు. తెలంగాణ మార్పు అంటే పేదోడి దగ్గరికి వచ్చిన ఫలితమే నేడు ఎంతో మంది రైతు కళ్ళల్లో ఆనందం వెలుగుతుందన్నారు.అదే విధంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగోటి శేఖర్, ముప్పిడి రవి, సింగం నర్సింహా, ముక్కముల నాగరాజు, రూపాని రాములు, నడిగోటి అంజయ్య, ఎల్లయ్య, మాధగోని శ్రీను, జక్కిలి గణేష్, శేఖర్, రఘు, నర్సింహా చారి, శివ, జలంధర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**



**అగ్రనేత** ప్రతినిధి రామన్నపేటలికక్కిరేణి గ్రామంలో అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై నిర్వహించిన సిపియం పోరుయాత్ర సందర్భంగా గ్రామ శాఖ నాయకులతో కలసి గ్రామంలో పలు వీదులు పరిశీలన చేసి సర్వే నిర్వహచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కక్కిరేణి నుండి రామన్నపేట,మాంద్ర, పిల్లిగూడెం మరియు అక్కేనపల్లి,ఎన్నారం వెళ్ళే రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. కక్కిరేణి నుండి రామన్నపేట వరకు బిటి రోడ్డు ధ్వంసమయి ఆర్.టి.సి బస్సు సర్వీసు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు.నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో,నాసిరకం పనులతో మెట్లు,రేలింగ్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నీటి ట్యాంకు శుద్ధి చేయాలన్నా చేయలేని పరిస్థితి అదేవిదంగా 8వ వార్డులో రెండో సారి సిసి వేసిన మళ్ళీ రోడ్డుపై మురుగు నీరు నిలిచి దోమల విహారంతో పరిసర గృహాల వారు రోగాల భారిన పడాల్సిన దుస్థితి ఏర్పడింది. 2017 సం,, కోటి తొంబై లక్షలతో నిర్మించిన అసిఫ్ నహర్ కాల్వపై వంతెన 7 సం.పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. అంగన్ వాడీలకు సొంత భవనాలు లేక ఇతర భవనాల్లో కాలమెల్లదీస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్యం లోపించి పరిపాలన పడకేసిందని వెంటనే అధికారులు గ్రామంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు వేముల సైదులు,శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య,నాయకులు శివ కుమార్,సురేష్,పూలమ్మ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేయండి.



కీసర జులై 19(**అగ్రనేత** ): రాంపల్లి గ్రామంలోని శ్రీ సాయి సేవాశ్రమంలో తేదీ 21/07/2024 రోజున ఉదయం 6.00 గంటల నుండి వివిధ పూజా కార్యక్రమాలు మొదలవుతాయని ఆలయ కమిటీ సభ్యులు జూలకంటి రమేష్ గుప్త ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఉదయం 8.00 గంటల నుండి 9.00 గంటల వరకు అలంకరణ కార్యక్రమం, 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు భక్త జన వాహిని మధ్య బాబా గారి పల్లకి ఉత్సవము జరుపబడునని అనంతరం శ్రీ బాబా వారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమునకు భక్తులు వస్తు, ధన రూపేణా సహాయ సహకారాలు చేసే వారు ఆలయ కమిటీని సంప్రదించ గలరని భక్తులను విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధీతిగా నాగారం మునిసిపల్ చైర్మన్ చంద్రారెడ్డి గారిని ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ గారి కార్యాలయం నందు కోరడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు గురుపౌర్ణమి ఏర్పాటుపై చర్చించిడం జరిగింది.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఎంపీ చామల కు వినతి



**అగ్రనేత** ప్రతినిధి రామన్నపేట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు 1923 లో "రూపాయి దాని సమస్య-పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యంగ్ కమిషన్, సైమన్ కమిషన్,రాయల్ కమిషన్ కు ఇవ్వడం వల్ల నాడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేసారని, ఆనాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదని , అలాంటి నాయకుని ఫోటోని కరెన్సీ నోట్లపై ముద్రించే విధంగా, పార్లమెంటులో మాట్లాడాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ ఆద్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన, ఆర్బిఐ పైన ఉందని ఎం పి అన్నారు . ఈ అంశంపై పార్లమెంట్లో మాట్లాడతానని, ఈనెల 29,30,31తేదీలలో ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే "మహాధర్నాకు" హాజరవుతానని ఎం పి హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. భువగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన వారిలో కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, గౌరవాధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, జిల్లా ఎస్సీ /ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, తెలంగాణ దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్, నాయకులు నల్ల కృష్ణ, కుడుదుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఫ్యాన్ ల బహుకరణ



**అగ్రనేత** ప్రతినిధి రామన్నపేట : సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతుండటంతో డివైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పురుషోత్తం రెడ్డికి సీలింగ్ ఫ్యాన్లు బహుకరణ చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యను చూసి స్పందించి సహకారం అందించిన డివైఎఫ్ఐ గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు ఏలే శ్రీకాంత్,సిల్వేరు రమేష్ నాయకులు మార్త భూపాల్ రెడ్డి,మాజీ యంపిటిసి బడుగు రమేష్,మాజీ ఉప సర్పంచ్ బల్గూరి అంజయ్య,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అంబటి మల్లారెడ్డి,రుద్ర శంకర్,మోటె స్వామి,ఉపాధ్యాయులు కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మార్వో వినతి పత్రం




**అగ్రనేత** రిపోర్టర్ మల్కాజ్గిరి : అభయ హస్తంలో ముదిరాజ్ బంధువులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఇచ్చిన వినతి పత్రాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పంపించాలని మల్కాజ్గిరి మండల తహసీల్దార్ శ్రీ కె.వి.వి సీతారాం కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు వారు మేడ్చల్ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి మండల తహసీల్దార్ కార్యాలయం నందు హాజరైన ముదిరాజ్ బంధువుల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి ముదిరాజ్, మల్కాజ్గిరి మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చెరుకు సాంబరాజ్ ముదిరాజ్ లు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ముదిరాజ్ కులస్తులను బీసీ (డి) నుండి బీసీ (ఏ) లోకి పునరుద్దరణ చేసి తక్షణమే బీసీ (ఏ )లోకి మార్చడం జరగాలి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నిలప్పుడు ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి, తెలంగాణ సమాజంలో ముదిరాజ్ లు అధిక జనాభాను కలిగి వున్నారని 56 శాతం బీసీ జనాభాలో 13 శాతం పైగా ముదిరాజుల జనాభా ఉన్నదనివారు అత్యంత పేదరికంలో, దుర్భరమైన పరిస్థితుల్లో జీవనాన్ని కొనసాగిస్తు సమాజంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో అత్యంత తక్కువ స్థాయిలో మా ప్రాతినిధ్యం ఉన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాము, ముదిరాజ్ ల అభివృద్ధి కొరకు మీరు ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు, ఈ సొసైటీకి సంవత్సరానికి 1000 కోట్లు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము, చెరువు, కుంటలపై, మత్స్య సంపదపై ముదిరాజ్, గంగ పుత్ర, గూండ్ల కులాలకు హక్కులు కల్పించి చట్ట పరమైన ఆదేశాలు కల్పించాలి, మత్స్య కారుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించాలి, 75 శాతం సబ్సిడీ తో సంక్షేమ పథకాలు చేపట్టాలి, "తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు" ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలి, ఈ బోర్డుకు ముదిరాజ్ ను చైర్మన్ గా నియమించాలి, 50 సంవత్సరాలు నిండిన ముదిరాజ్ మత్స్య కారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలి, ముదిరాజ్ ల కోసం ప్రతేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలి, ఉచిత చేప పిల్లల పంపిణి పథకం మత్స్య కారులకు చేరే విదంగా పంపిణి చేపట్టాలి, రాజకీయ రంగంలో ముదిరాజ్ లకు ప్రతినిధ్యం పెంచడానికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి, శాసన మండలిలో 3 మ్మెల్సీ స్థానాలు, రాజ్య సభలో 1 రాజ్య సభ సభ్యుడి స్థానం కల్పించాలి, 10 కార్పొరేషన్ లల్లో ముదిరాజ్ లకు చైర్మన్లుగా నియమించాలి, మేము కోరుతున్న పై అంశలపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు చేపట్ట వలసిందిగా కోరుచున్నాము, ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గద్వాల వంశీ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొల్లు సంపత్ ముదిరాజ్, కోశాధికారి దండు ప్రసాద్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కటికల బిక్షపతి ముదిరాజ్, ఊదారి కృష్ణ మూర్తి ముదిరాజ్, ప్రచార కార్యదర్శి శివంది ఆంజనేయలు ముదిరాజ్, జోడు మహేష్ ముదిరాజ్, కటికల రమేష్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, బండి రమేష్ ముదిరాజ్, కాయిత పరశురామ్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, పరశురామ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ




**రైతుల సమస్యలపై రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్యకు వినతి -సంయుక్త కిసాన్ మోర్చా**

అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పి) సి2 ప్లస్ 50 శాతం ప్రాతిపదికన ఇచ్చేందుకు చట్టబద్ధత కల్పించాలని, పంటలను గ్యారెంటీగా సేకరించాలని రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణయ్య గారికి సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్లు తీగల సాగర్, జక్కుల వెంకటయ్య, రాష్ట్ర నాయకులు బుర్రీ ప్రసాద్, మూడ్ శోభన్, కడమంచి రాంబాబు(తెలంగాణ ప్రజ ఫ్రంట్)లు విద్యానగర్ లోని ఆయన కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్కెఎం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్లు తీగల సాగర్, జక్కుల వెంకటయ్యలు మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలపై రాజ్యసభలో మాట్లాడాలని కోరారు. అన్ని పంటలకు గ్యారెంటీ సేకరణతో సి2ప్లస్50 శాతంతో కూడిన ఎంఎస్పి చట్టబద్ధంగా హామీ ఇవ్వాలి. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణభారం నుండి విముక్తి కల్పించి రైతు ఆత్మహత్యలకు ముగింపు పలకడానికి సమగ్ర రుణమాఫీ చేయాలి. విద్యుత్ రంగం ప్రైవేటీకరణ ఆపాలి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు. ప్రభుత్వ రంగం కింద అన్ని పంటలకు, పశుపోషణకు సమగ్ర బీమా కవరేజీ ఇవ్వాలి. రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల పిఎంఎఫ్బివై పథకాన్ని సవరణ చేయాలి. రైతులు, వ్యవసాయ కార్మికులందరికీ నెలకు రూ.10 వేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలి. భూసేకరణ, పునరావాస చట్టం-2013ను అమలు చేయాలి. దేశం అంతటా ప్రతి సంవత్సరం భూమి సర్కిల్ రేటును సవరించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగం ప్రాజెక్టుల కోసం అక్రమంగా సేకరించడం వల్ల భూమిని కోల్పోయిన వారందరికీ తగిన పరిహారం అందించాలి. బుల్డోజర్ రాజ్‌కు ముగింపు పలకాలి. ముందస్తు పునరావాస ఏర్పాట్లు చేయకుండా మురికివాడల, నివాసాల కూల్చివేతను ఆపాలి. వ్యవసాయంలో కార్పొరేటీకరణ ఆపాలి. వ్యవసాయ ఉత్పత్తి, వాణిజ్యంలో బహుళజాతి కంపెనీలు వద్దు. వ్యవసాయంపై డబ్ల్యుటిఒ ఒప్పందం నుండి ఇండియా బయటకు రావాలి. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్, నీటిపారుదల, పెట్రోలియం ఉత్పత్తులు, యంత్రాలు, ట్రాక్టర్లు వంటి వ్యవసాయ ఇన్‌పుట్‌లపై జిఎస్‌టి ఆపాలి. రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాల ప్రకారం పన్ను విధించే రాష్ట్ర ప్రభుత్వాల హక్కును నిర్ధారించడానికి జిఎస్‌టి చట్టాన్ని సవరించాలి. జిడిపిలో తగిన వాటాతో వ్యవసాయం కోసం ప్రత్యేక కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి. కేంద్ర ప్రభుత్వంలో సహకార మంత్రిత్వశాఖను రద్దు చేయాలి. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా సహకారాన్ని రాష్ట్ర అంశంగా ఉంచాలి. ఉత్పత్తి వర్గాల్కెన రైతులు, కార్మికుల ఖర్చుతో కార్పొరేట్ వర్గ ప్రయోజనాల కోసం అధికార కేంద్రీకరణను ప్రోత్సహించే బదులు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మద్దతు ఇవ్వాలి. వన్యప్రాణుల ముప్పు కోసం శాశ్వత పరిష్కారాన్ని నిర్ధారించాలి. ప్రాణ నష్టానికి పరిహారంగా రూ.1 కోటి, పంటలు, పశువుల నష్టానికి తగిన పరిహారం అందించాలి. లఖింపూర్ ఖేరీ అమరవీరులతో సహా చారిత్రాత్మక రైతుల పోరాట అమరవీరుల కుటుంబాలకు పరిహారం అందించాలి. రైతుల పోరాటానికి సంబంధించిన అన్ని కేసులనూ ఉపసంహరించుకోవాలి. 736 మంది రైతు అమరవీరుల స్మారకార్థం సింగు, టిక్రీ సరిహద్దుల్లో అమరవీరుల స్మారకాన్ని నిర్మించాలి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co